క్లుప్తంగా

జెండా ప్రతిష్ఠాపన



రెంజల్(బోధన్): రెంజల్ శివారులోని ప్రతిష్ఠాత్మకమైన గడిల హనుమాన్ మందిరం వద్ద మంగళవారం జెండా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

రేపు ఆర్మూర్‌కు కేటీఆర్ రాక



ఆర్మూర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం ఆర్మూర్ పట్టణానికి రానున్నట్లు పార్టీ శ్రేణులు మంగళవారం తెలిపాయి. ఆర్మూర్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కేటీఆర్.. జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలుకు హాజరవుతారన్నారు. 2014, 2018 ఎన్నికల్లో సైతం జీవన్‌రెడ్డికి మద్దతుగా నామినేషన్ వేసే రోజున కేటీఆర్ ఆర్మూర్‌కు వచ్చినట్లు తెలిపారు.

నేడు గౌడకులస్తుల ఆత్మీయ సమ్మేళనం

బోధన్: బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతుగా బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని ఏకచక్రనగర్‌కాలనీలో ఉన్న కౌండిన్య గౌడ సంఘం కళ్యాణ మండపంలో గౌడ కులస్తుల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు పీ గంగాధర్‌గౌడ్ మంగళవారం తెలిపారు. సమ్మేళనానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎమ్మెల్యే షకీల్ పాల్గొంటారన్నారు.

బహుజన రాజ్యాధికారం రావాలి



బోధన్‌టౌన్(బోధన్): బహుజనులకు న్యాయం జరగాలంటే నియోజకవర్గంలో, రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం రావాలని హస్తకళల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అమర్‌నాథ్‌బాబు అన్నారు. బోధన్‌లోని బీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయజీవితంలో నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యేకు బాధ్యత లేదని, నిజాయితీకి – అవినీతికి జరుగుతున్న యుద్ధమని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రజలు, మేధావులు బీఎస్పీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ ఈసీ మెంబర్ పిట్ల శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి గొని గంగాధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగడి పాండు, పట్టణ అధ్యక్షుడు సుభాష్, మండల అధ్యక్షుడు బేగరి గంగాధర్, మైనార్టీ నాయకులు అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

రుద్రూర్: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన బీసీ గర్జన సభకు హాజరయ్యేందుకు కోటగిరి, రుద్రూర్, పొతంగల్ మండలాల నుంచి బీజేపీ శ్రేణులు తరలివెళ్లాయి. ఓబీసీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగం సాయిలు, ఓబీసీ జిల్లా కార్యదర్శి సుధాకర్‌గౌడ్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపేందుకు వెళ్తున్నామన్నారు.

బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు



బాల్కొండ: కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన మహిళలను బీఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారని, ఇటువంటి చర్యలను సహించేది లేదని వన్నెల్(బి) కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డికి మద్దతు తెలిపారన్నారు. ఆ మహిళల ఇళ్లకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తామని బెదిరించారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాజు, ఆర్మూర్ రాజు, కొత్తపల్లి దేవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు కర్ణాటకలో లేవు

- ఉన్నట్లు నిరూపిస్తే అంబేడ్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాస్తా
- ఎన్నికల ప్రచారంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



వెంకటాపూర్‌లో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి వేముల

వేల్పూర్/భీమ్‌గల్: తెలంగాణలో అమలవుతున్నటువంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు లేవో విపక్ష పార్టీల కార్యకర్తలు ఆలోచించాలని మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. వేల్పూర్ మండలం కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో మంత్రి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపక్ష పార్టీల కార్యకర్తలు కర్ణాటకు వెళ్లి చూసి వస్తే అర్థమవుతుందని, తాను చెప్పేది అబద్ధమైతే అంబేడ్కర్ సాక్షిగా ముక్కు నేలకురాస్తానన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రిగా తను చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచి తరతరాలకు ఉపయోగపడుతాయన్నారు. ఈ పనుల ద్వారా తాను ప్రజల మనుసుల్లో నిలిచి పోతానని, అది తనకెంతో సంతృప్తినిస్తుందన్నారు. కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాలతో తమకుటుంబానికి ఆత్మీయబంధం ఉందని, తన తండ్రి వేముల సురేందర్‌రెడ్డి ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచేవారని గుర్తు చేసుకున్నారు. ఈ మూడు గ్రామాలకు సాగునీటిని అందించే నవాబు ఎత్తిపోతల కాలువను కోట్లాది రూపాయలతో సిమెంట్ లైనింగ్‌తో బాగు చేయించానన్నారు. ఏడు గ్రామాల్లో 12 చెరువులకు ఈ కాలువ ద్వారా ఏ ఇబ్బందీ లేకుండా నీళ్లు అందుతున్నాయన్నారు. పక్కనే వాగులో చెక్‌డ్యాం నిర్మాణంతో బోరుబావులకు ఇబ్బంది లేకుండా పోయిందన్నారు. కోమన్‌పల్లి చెందిన జవాన్ ర్యాడ మహేశ్ దేశం కోసం తన ప్రాణాలర్పిస్తే కొందరు గ్రామానికి వచ్చి వట్టి మాటలు చెప్పి పోయారన్నారు. ర్యాడ మహేశ్ కుటుంబాన్ని ఆదుకుని సాయం అందించింది సీఎం కేసీఆర్, తానేనన్న విషయం కోమన్‌పల్లి గ్రామస్తులకు తెలిసిందేనన్నారు. కోమన్‌పల్లిలో ఆలయాల నిర్మాణాలకు కోటి రూపాయల వ్యయం చేశామని గుర్తు చేశారు. డబుల్‌రోడ్డుతో రైతుల భూముల విలువ పెరిగిందని పేర్కొన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా వందలాది మందికి సాయం అందించామని, ముఖ్యమంత్రికి సీఎంఆర్ఎఫ్ ఉన్నట్లే.. కేంద్రంలో ప్రధానమంత్రి సహాయనిధి కూడా ఉంటుందని, ప్రధాని సహాయనిధి నుంచి ఎంపీ అర్వింద్ ఎంత మందికి సాయమందించారో చెప్పాలన్నారు. గుడ్డిగా బీజేపీ మాటలు నమ్మొద్దని యువతకు సూచించారు. మరోసారి ఆశీర్వదించి కేసీఆర్‌ను, తనను గెలిపించాలని మంత్రి వేముల కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు మంత్రి వేములను గజమాలలతో సన్మానించారు. కోమన్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి, అమర జవాన్ ర్యాడ మహేశ్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. భీమ్‌గల్ మండలం బాబాపూర్, పురాణీపేట్, బాబానగర్ గ్రామాల్లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

వేల్పూర్: బాల్కొండ, మోర్తాడ్, భీమ్‌గల్, ఏర్గట్ల మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. సుమారు వంద మందికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జక్కుల నవీన్, అబ్బన్న, లక్ష్మణ్, మోహన్, సాయిలు, సాత్‌పుతే మనోజ్, అంజు, ఎం నవీన్, భూమేశ్, సురేశ్, నోముల శ్రీనివాస్, లింబాద్రి, సురేశ్, గంగాధర్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికల జాతర



మచ్చర్ల గ్రామస్తులకు గులాబీ కండువాలు కప్పుతున్న జీవన్‌రెడ్డి



జీవన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న కులసంఘాల ప్రతినిధులు

- కాంగ్రెస్, బీజేపీల నుంచి గులాబీగూటికి 'క్యూ'
- జీవన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తున్న కుల, ప్రజాసంఘాలు
- ప్రజా ఆశీర్వాద సభ తరువాత నయాజోష్

ఆర్మూర్ : బీఆర్ఎస్‌లో చేరికల జాతర కొనసాగుతున్నది. ఇటీవల నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ అనంతరం వివిధ పార్టీల నుంచి గులాబీ పార్టీలోకి వలసలు పెరిగాయి. బీఆర్ఎస్‌లో చేరేందుకు క్యూ కడుతున్న వారితో ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇల్లు నిత్యం కిటకిటలాడుతున్నది. నియోజకవర్గం పరిధిలోని ఆర్మూర్ మున్సిపాలిటీ, ఆర్మూర్, నందిపేట, మాక్లూర్, ఆలూర్, డొంకేశ్వర్ మండలాల్లోని గ్రామాభివృద్ధి కమిటీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఏకపక్షంగా జీవన్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తూ గులాబీ గూటివైపు అడుగులు వేస్తున్నాయి. తాజాగా ఆర్మూర్ మండలం మచ్చర్లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన సెటిలర్స్ అసోసియేషన్ మహిళలు జీవన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రచారంలో ముందంజ

నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తూ నిరంతరం ప్రజల మధ్యే ఉండే ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి ఆదరణ పెరుగుతున్నది. నెలరోజుల వ్యవధిలోనే 20వేల మందికిపైగా బీఆర్ఎస్‌లో చేరారంటే పరిస్థితిని అర్థమవుతున్నదని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. భారీ చేరికల కారణంగా గులాబీ కండువాలకు డిమాండ్ ఏర్పడిందని నాయకులు చమత్కరిస్తున్నారు. జీవన్‌రెడ్డికి ఈ స్థాయి క్రేజ్ ఏర్పడడానికి ఆయనపడిన పదేళ్ల శ్రమ దాగి ఉందని, హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకుపోతున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారంటున్నారు. ఇప్పటికే దాదాపు రూ.3వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ ఆర్మూర్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభ అనంతరం బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్ వచ్చింది. తమ అధినాయకుడి ప్రసంగం, ఇచ్చిన స్ఫూర్తితో రెట్టించిన ఉత్సాహంతో సీఎం కేసీఆర్‌కు, ఆశన్నగారి జీవన్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం కట్టబెట్టడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అహర్నిషలు కృషి చేస్తున్నాయి.

అభ్యర్థులకు మద్దతుగా నాయకుల ప్రచారం



బోధన్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి



శక్కర్‌నగర్‌లో బీజేపీ నాయకులు..

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు..

బోధన్‌టౌన్(బోధన్): పట్టంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆయా పార్టీల అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 15, 18, 13, 1వ వార్డుతోపాటు ఇతర వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు, 3వ వార్డులో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి 15వ వార్డు పాన్ గల్లీలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మహిళలకు వివరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు శ్రీకాంత్‌గౌడ్, సంధ్యాదాము, సంగీత, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్‌చారి, చిరంజీవి, హన్మంత్‌రావు, బంటు సాయిలు, వీరభద్రారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డికి మద్దతుగా మూడోవార్డులో నిర్వహించిన ప్రచారంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పెర్క వెంకటేశ్, రవికుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్ని/బాల్కొండ: బాన్సువాడ, బాల్కొండ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. వర్ని మండలం జాకోరా, బాల్కొండ మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. వర్ని మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు వెలగపూడి గోపాల్, గిరి, వీర్రాజు, గణేశ్, సంజీవ్, దత్తు, సాయిలు, బాల్కొండ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్ని మండలం జాకోరాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్, బీజేపీల్లో చేరికలు



కొట్టాల లింగారావుకు కండువా కప్పుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి




బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డితో శ్రీరాంయూత్ యువకులు

మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌కు చెందిన డీసీసీబీ మాజీ డైరెక్టర్ కొట్టాల లింగారావు మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కాంగ్రెస్‌లో కొనసాగిన ఆయన మాక్లూర్ సొసైటీ చైర్మన్‌గా పని చేశారు. ప్రస్తుతం సొంతగూటికి చేరారు. ఆయన భార్య కొట్టాల లక్ష్మి మాదాపూర్ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. గుత్ప బీఆర్ఎస్ సర్పంచ్ గంట చిన్నయ్యతోపాటు 6 వార్డుల సభ్యులు మరో 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆర్మూర్ అభ్యర్థి వినయ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, గడుగు గంగాధర్, మండల కాంగ్రెస్ నాయకులు డేగ పోశెట్టి, గంగాధర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, దయాకర్‌రావు, ప్రచార కార్యదర్శి జైల్‌సింగ్ పాల్గొన్నారు.

బీజేపీలో..

మాక్లూర్ మండలం కల్లెడి, అడవి మామిడిపల్లి గ్రామాలకు చెందిన యువకులు పెద్దసంఖ్యలో బీజేపీలో చేరారు. గోవూరు ఒడ్డెన్న, లతాపీర్‌సింగ్, గంగోనే సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి రాకేశ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అడవి మామిడిపల్లికి చెందిన శ్రీరాంయూత్ సభ్యులు 20 మందితోపాటు కల్లెడికి చెందిన ఇస్సాపల్లి గీత గంగాధర్ బీజేపీలో చేరారు. జి సాయిలు, ప్రణయ్‌తేజ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలుచేస్తాం



నందిపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వినయ్‌రెడ్డి

నందిపేట్ (ఆర్మూర్): తెలంగాణలో కాంగ్రెస్‌తోనే అభివద్ధి సాధ్యమవుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆ పార్టీ అభ్యర్థి వినయ్‌రెడ్డి అన్నారు. నందిపేటలో వినయ్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్క నియోజకవర్గాలకు చెందిన వారు ఎమ్మెల్యేలు అయితే వారికి మన సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. లోకల్ వ్యక్తినైన తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి ఊరిలో వాటర్ ట్యాంక్‌లు కట్టించింది కాంగ్రెస్ మాత్రమేనని, పదేళ్లలో జీవన్‌రెడ్డి చేసింది శూన్యమని అన్నారు. ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కానీ, ఇళ్ల స్థలాలు కానీ ఇవ్వలేదని విమర్శించారు. తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. గోర్త రాజేందర్, మండల అధ్యక్షుడు మంద మహిపాల్, ఇంద్రుడు, శ్రీనివాస్, యూసుఫ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

మాక్లూర్: తన భర్త, ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డికి ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన భార్య రేవతిరెడ్డి కోరారు. మండలంలోని కొత్తపల్లి, చిక్లి గ్రామాల్లో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో అవినీతి, గుండా రాజకీయాలను చూసి తట్టుకోలేక రాకేశ్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఆమెవెంట కుమార్తె సుచరితరెడ్డితోపాటు, డి నరేశ్, దేవేందర్, శంకర్, రాజేశ్వర్, పోశెట్టి, లింగం, సురేశ్, గోపి, బబ్లూ ఉన్నారు.

గొర్రెలు, మేకలకు టీకాలు



మాక్లూర్: మండలకేంద్రంతోపాటు మాదాపూర్‌లో మంగళవారం మండల పశువైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పారుడు రోగ నిరోధక టీకాలు వేశారు. రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 7వేల 191 జీవాలకు టీకాలు వేసినట్లు పశువైద్యులు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది టి వినిత, గంగా జమున, అహ్మద్‌పాషా, జి శ్రీనివాస్, గంగాధర్, మహేశ్వరి, సుధీర్ పాల్గొన్నారు.

ఘనంగా పత్రిజీ జన్మదిన వేడుకలు



బోధన్‌టౌన్(బోధన్): బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలను పత్రిజీ జన్మస్థల్- సావిత్రి ధ్యాన పిరమిడ్ కేంద్రం ఆధ్వర్యంలో బోధన్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కేక్‌కట్ చేశారు. అనంతరం శ్వాస మీద ధ్యాసపై వక్తలు భక్తులకు వివరించారు. కార్యక్రమంలో పిరమిడ్ కేంద్రం ప్రతినిధులు మల్లుగొండ, తల్వార్ రమేశ్, శ్రీనివాస్, రజిత వాణి, అంజయ్య, హన్మంత్‌రావుపటేల్ భక్తులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు మేలు చేస్తాం
- మాజీమంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి పి సుదర్శన్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్(బోధన్) : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని, ఈ సారి రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీమంత్రి, బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పి సుదర్శన్‌రెడ్డి అన్నారు. బోధన్ మండలం భవానీపేట్, సంగం, మీనార్‌పల్లి గ్రామాల్లోని ఆలయాల్లో సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు కట్టి సాగునీటి కష్టాలు తీర్చామన్నారు. టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండలాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, ముఖ్యనాయకులు తూము శరత్‌రెడ్డి, నరేందర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంగిన పెద్దవాగు రోడ్డు వంతెన



కొత్తపల్లి శివారులో కుంగిన పెద్ద వాగు రోడ్డు వంతెన

బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లి శివారులోని పెద్ద వాగు రోడ్డుపై వంతెన రోజు రోజుకు కుంగుతున్నది. దీంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులోని ఊర చెరువు అలుగు నుంచి మిగులు జలాలు ప్రవహించే ఒర్రె ను దాటేందుకు గతంలోనే పెద్దవాగు రోడ్డుపై వంతెన నిర్మించారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో వంతెన కుంగుతున్నది. గత వారంరోజుల నుంచి కుంగుతున్న వంతెన వద్ద స్థానికులే హెచ్చరిక కోసం చెట్ల కొమ్మలను ఏర్పాటు చేశారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రోడ్డు మరమ్మతుల కోసం నిధుల మంజూరైనప్పటికీ వంతెన కో సం మాత్రం నిధులు మంజూరు కాలేదు. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ



ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న కుటుంబ సభ్యులు, నాయకులు



బోధన్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జునైద్ అహ్మద్ ఖలీల్

ఆర్మూర్/బోధన్: ఆర్మూర్‌లో నాలుగో రోజైన మంగళవారం రెండు నామినేషన్లు నమోదైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ వినోద్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి తరఫున ఒక సెట్ నామినేషన్‌ను ఆయన కుటుంబ సభ్యులు, నాయ కులు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మ్యాక గంగాధర్ స్వతంత్ర అభ్యర్థిగా, ఆలూర్ మండలం గుత్పకు చెందిన చెరుకు ప్రేమ్‌కుమార్ ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో తెలిపారు. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణంలోని శక్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అస్గర్, రాకాసీపేట్‌కు చెందిన జునైద్ అహ్మద్ ఖలీల్ తమ నామినేషన్లను ఆర్వో రాజాగౌడ్‌కు అందజేశారు.

పార్టీ మారబోమని గ్యారెంటీ ఇస్తారా?

బాల్కొండ బీజేపీ అభ్యర్థి అన్నపూర్ణ ప్రశ్న



మానాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణ

కమ్మర్‌పల్లి: ఆరు గ్యారెంటీలంటూ వస్తున్న కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అనంతరం పార్టీ మారబోమని గ్యారెంటీ ఇస్తారా? అని బీజేపీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణ ప్రశ్నించారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మానాల, బడితండా, దేగావత్ తండా గ్రామాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కొత్తగా గ్యారెంటీల పేరుతో వస్తున్నారని, మోసగాళ్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానాల పరిధిలో 750 మంది గిరిజనులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 250 మందికే పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. 30 పడకల ఆస్పత్రిలో 10 పడకలు కూడా లేవని, రెగ్యులర్ డాక్టర్‌ని నియమించకపోవడం మంత్రి చేతగానితనానికి నిదర్శనమని మండిపడ్డారు. తనను గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇప్పిస్తానని ఆమె హామీ ఇచ్చారు. పార్టీ మండలాధ్యక్షుడు కట్ట సంజీవ్, నాయకులు గంగాధర్, గంగనర్సయ్య, రమేశ్, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీటీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఘోస్ట్- 10.15,
టైగర్ నాగేశ్వరరావు - 01.10
నరకాసుర (తెలుగు) - 04.35
ఘోస్ట్- 7.35
భగవంత్ కేసరి (తెలుగు) - 10.30

స్క్రీన్-2 – మా ఊరి పొలిమేర-2 (తెలుగు) - 10.25, 1.15, 7.30, 10.20
లియో (తెలుగు) - 4.05

స్క్రీన్-3 – కీడాకోలా - 11.20, 2.00,4.40,7.20, 10.00

స్క్రీన్-4 – భగవంత్‌కేసరి(తెలుగు)-12.45,6.35
విధి(తెలుగు)-4.10, శంకర్‌దాదా ఎంబీబీఎస్ - 10.00

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూదన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899

క్లుప్తంగా

జెండా ప్రతిష్ఠాపన



రెంజల్(బోధన్): రెంజల్ శివారులోని ప్రతిష్టాత్మకమైన గడిల హనుమాన్ మందిరం వద్ద మంగళవారం జెండా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

రేపు ఆర్మూర్‌కు కేటీఆర్ రాక



ఆర్మూర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం ఆర్మూర్ పట్టణానికి రానున్నట్లు పార్టీ శ్రేణులు మంగళవారం తెలిపాయి. ఆర్మూర్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కేటీఆర్.. జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలుకు హాజరవుతారన్నారు. 2014, 2018 ఎన్నికల్లో సైతం జీవన్‌రెడ్డికి మద్దతుగా నామినేషన్ వేసే రోజున కేటీఆర్ ఆర్మూర్‌కు వచ్చినట్లు తెలిపారు.

నేడు గౌడకులస్తుల ఆత్మీయ సమ్మేళనం

బోధన్: బోధన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతుగా బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని ఏకచక్రనగర్‌కాలనీలో ఉన్న కౌండిన్య గౌడ సంఘం కళ్యాణ మండపంలో గౌడ కులస్తుల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు పీ గంగాధర్‌గౌడ్ మంగళవారం తెలిపారు. సమ్మేళనానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎమ్మెల్యే షకీల్ పాల్గొంటారన్నారు.

బహుజన రాజ్యాధికారం రావాలి



బోధన్‌టౌన్(బోధన్): బహుజనులకు న్యాయం జరగాలంటే నియోజకవర్గంలో, రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం రావాలని హస్తకళల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అమర్‌నాథ్‌బాబు అన్నారు. బోధన్‌లోని బీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయజీవితంలో నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యేకు బాధ్యత లేదని, నిజాయితీకి – అవినీతికి జరుగుతున్న యుద్ధమని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రజలు, మేధావులు బీఎస్పీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ ఈసీ మెంబర్ పిట్ల శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి గౌని గంగాధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగడి పాండు, పట్టణ అధ్యక్షుడు సుభాష్, మండల అధ్యక్షుడు బేగరి గంగాధర్, మైనార్టీ నాయకులు అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

రుద్రూర్: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన బీసీ గర్జన సభకు హాజరయ్యేందుకు కోటగిరి, రుద్రూర్, పొతంగల్ మండలాల నుంచి బీజేపీ శ్రేణులు తరలివెళ్లాయి. ఓబీసీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగం సాయిలు, ఓబీసీ జిల్లా కార్యదర్శి సుధాకర్‌గౌడ్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపేందుకు వెళ్తున్నామన్నారు.

బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు



బాల్కొండ: కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన మహిళలను బీఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారని, ఇటువంటి చర్యలను సహించేది లేదని వన్నెల్(బి) కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డికి మద్దతు తెలిపారన్నారు. ఆ మహిళల ఇళ్లకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తామని బెదిరించారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాజు, ఆర్మూర్ రాజు, కొత్తపల్లి దేవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు కర్ణాటకలో లేవు

- ఉన్నట్లు నిరూపిస్తే అంబేడ్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాస్తా
- ఎన్నికల ప్రచారంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



వెంకటాపూర్‌లో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి వేముల

వేల్పూర్/భీమ్‌గల్ : తెలంగాణలో అమలవుతున్నటువంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు లేవో విపక్ష పార్టీల కార్యకర్తలు ఆలోచించాలని మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. వేల్పూర్ మండలం కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో మంత్రి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపక్ష పార్టీల కార్యకర్తలు కర్ణాటకు వెళ్లి చూసి వస్తే అర్థమవుతుందని, తాను చెప్పేది అబద్ధమైతే అంబేడ్కర్ సాక్షిగా ముక్కు నేలకురాస్తానన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రిగా తను చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచి తరతరాలకు ఉపయోగపడుతాయన్నారు. ఈ పనుల ద్వారా తాను ప్రజల మనసుల్లో నిలిచిపోతానని, అది తనకెంతో సంతృప్తినిస్తుందన్నారు. కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాలతో తమకుటుంబానికి ఆత్మీయబంధం ఉందని, తన తండ్రి వేముల సురేందర్‌రెడ్డి ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచేవారని గుర్తు చేసుకున్నారు. ఈ మూడు గ్రామాలకు సాగునీటిని అందించే నవాబు ఎత్తిపోతల కాలువను కోట్లాది రూపాయలతో సిమెంట్ లైనింగ్‌తో బాగు చేయించానన్నారు. ఏడు గ్రామాల్లో 12 చెరువులకు ఈ కాలువ ద్వారా ఏ ఇబ్బందీ లేకుండా నీళ్లు అందుతున్నాయన్నారు. పక్కనే వాగులో చెక్‌డ్యాం నిర్మాణంతో బోరుబావులకు ఇబ్బంది లేకుండా పోయిందన్నారు. కోమన్‌పల్లి చెందిన జవాన్స్ ర్యాడ మహేశ్ దేశం కోసం తన ప్రాణాలర్పిస్తే కొందరు గ్రామానికి వచ్చి వట్టి మాటలు చెప్పి పోయారన్నారు. ర్యాడ మహేశ్ కుటుంబాన్ని ఆదుకుని సాయం అందించింది సీఎం కేసీఆర్, తానేననే విషయం కోమన్‌పల్లి గ్రామస్తులకు తెలిసిందేనన్నారు. కోమన్‌పల్లిలో ఆలయాల నిర్మాణాలకు కోటి రూపాయల వ్యయం చేశామని గుర్తు చేశారు. డబుల్‌రోడ్డుతో రైతుల భూముల విలువ పెరిగిందని పేర్కొన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా వందలాది మందికి సాయం అందించామని, ముఖ్యమంత్రికి సీఎంఆర్ఎఫ్ ఉన్నట్లే.. కేంద్రంలో ప్రధానమంత్రి సహాయనిధి కూడా ఉంటుందని, ప్రధాని సహాయనిధి నుంచి ఎంపీ అర్వింద్ ఎంత మందికి సాయమందించారో చెప్పాలన్నారు. గుడ్డిగా బీజేపీ మాటలు నమ్మొద్దని యువతకు సూచించారు. మరోసారి ఆశీర్వదించి కేసీఆర్‌ను, తనను గెలిపించాలని మంత్రి వేముల కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు మంత్రి వేములను గజమాలలతో సన్మానించారు. కోమన్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి, అమర జవాన్ ర్యాడ మహేశ్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. భీమ్‌గల్ మండలం బాబాపూర్, పురాణీపేట్, బాబానగర్ గ్రామాల్లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

వేల్పూర్: బాల్కొండ, మోర్తాడ్, భీమ్‌గల్, ఏర్గట్ల మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. సుమారు వంద మందికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జక్కుల నవీన్, అబ్బన్న, లక్ష్మణ్, మోహన్, సాయిలు, సాత్‌పుతే మనోజ్, అంజు, ఎం నవీన్, భూమేశ్, సురేశ్, నోముల శ్రీనివాస్, లింబాద్రి, సురేశ్, గంగాధర్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికల జాతర



మచ్చర్ల గ్రామస్తులకు గులాబీ కండువాలు కప్పుతున్న జీవన్‌రెడ్డి



జీవన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న కులసంఘాల ప్రతినిధులు

- కాంగ్రెస్, బీజేపీల నుంచి గులాబీగూటికి 'క్యూ'
- జీవన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తున్న కుల, ప్రజాసంఘాలు
- ప్రజా ఆశీర్వాద సభ తరువాత నయాజోష్

ఆర్మూర్ : బీఆర్ఎస్‌లో చేరికల జాతర కొనసాగుతున్నది. ఇటీవల నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ అనంతరం వివిధ పార్టీల నుంచి గులాబీ పార్టీలోకి వలసలు పెరిగాయి. బీఆర్ఎస్‌లో చేరేందుకు క్యూ కడుతున్న వారితో ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇల్లు నిత్యం కిటకిటలాడుతున్నది. నియోజకవర్గం పరిధిలోని ఆర్మూర్ మున్సిపాలిటీ, ఆర్మూర్, నందిపేట, మాక్లూర్, ఆలూర్, డొంకేశ్వర్ మండలాల్లోని గ్రామాభివృద్ధి కమిటీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఏకపక్షంగా జీవన్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తూ గులాబీ గూటివైపు అడుగులు వేస్తున్నాయి. తాజాగా ఆర్మూర్ మండలం మచ్చర్లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన సెటిలర్స్ అసోసియేషన్ మహిళలు జీవన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రచారంలో ముందంజ

నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తూ నిరంతరం ప్రజల మధ్యే ఉండే ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి ఆదరణ పెరుగుతున్నది. నెలరోజుల వ్యవధిలోనే 20వేల మందికిపైగా బీఆర్ఎస్‌లో చేరారంటే పరిస్థితిని అర్థమవుతున్నదని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. భారీ చేరికల కారణంగా గులాబీ కండువాలకు డిమాండ్ ఏర్పడిందని నాయకులు చమత్కరిస్తున్నారు. జీవన్‌రెడ్డికి ఈ స్థాయి క్రేజ్ ఏర్పడడానికి ఆయనపడిన పదేళ్ల శ్రమ దాగి ఉందని, హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకుపోతున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారంటున్నారు. ఇప్పటికే దాదాపు రూ.3వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ ఆర్మూర్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభ అనంతరం బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్ వచ్చింది. తమ అధినాయకుడి ప్రసంగం, ఇచ్చిన స్ఫూర్తితో రెట్టించిన ఉత్సాహంతో సీఎం కేసీఆర్‌కు, ఆశన్నగారి జీవన్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం కట్టబెట్టడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అహర్నిషలు కృషి చేస్తున్నాయి.

అభ్యర్థులకు మద్దతుగా నాయకుల ప్రచారం



బోధన్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి



శక్కర్‌నగర్‌లో బీజేపీ నాయకులు..

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు..

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆయా పార్టీల అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 15, 18, 13, 1వ వార్డుతోపాటు ఇతర వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు, 3వ వార్డులో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి 15వ వార్డు పాన్ గల్లీలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మహిళలకు వివరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు శ్రీకాంత్‌గౌడ్, సంధ్యాదాము, సంగీత, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్‌చారి, చిరంజీవి, హన్మంత్‌రావు, బంటు సాయిలు, వీరభద్రారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డికి మద్దతుగా మూడోవార్డులో నిర్వహించిన ప్రచారంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పెర్క వెంకటేశ్, రవికుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్ని/బాల్కొండ: బాన్సువాడ, బాల్కొండ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. వర్ని మండలం జాకోరా, బాల్కొండ మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. వర్ని మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు వెలగపూడి గోపాల్, గిరి, వీర్రాజు, గణేశ్, సంజీవ్, దత్తు, సాయిలు, బాల్కొండ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్ని మండలం జాకోరాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్, బీజేపీల్లో చేరికలు



కొట్టాల లింగారావుకు కండువా కప్పుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి



బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డితో శ్రీరాంయూత్ యువకులు

మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌కు చెందిన డీసీసీబీ మాజీ డైరెక్టర్ కొట్టాల లింగారావు మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కాంగ్రెస్‌లో కొనసాగిన ఆయన మాక్లూర్ సొసైటీ చైర్మన్‌గా పని చేశారు. ప్రస్తుతం సొంతగూటికి చేరారు. ఆయన భార్య కొట్టాల లక్ష్మి మాదాపూర్ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. గుత్ప బీఆర్ఎస్ సర్పంచ్ గంట చిన్నయ్యతోపాటు 6 వార్డుల సభ్యులు మరో 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆర్మూర్ అభ్యర్థి వినయ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, గడుగు గంగాధర్, మండల కాంగ్రెస్ నాయకులు డేగ పోశెట్టి, గంగాధర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, దయాకర్‌రావు, ప్రచార కార్యదర్శి జైల్‌సింగ్ పాల్గొన్నారు.

బీజేపీలో..

మాక్లూర్ మండలం కల్లెడి, అడవి మామిడిపల్లి గ్రామాలకు చెందిన యువకులు పెద్దసంఖ్యలో బీజేపీలో చేరారు. గోవూరు ఒడ్డెన్న, లతాపీర్‌సింగ్, గంగోనే సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి రాకేశ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అడవి మామిడిపల్లికి చెందిన శ్రీరాంయూత్ సభ్యులు 20 మందితోపాటు కల్లెడికి చెందిన ఇస్సాపల్లి గీత గంగాధర్ బీజేపీలో చేరారు. జి సాయిలు, ప్రణయ్‌తేజ్ పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు టీకాలు



మాక్లూర్: మండలకేంద్రంతోపాటు మాదాపూర్‌లో మంగళవారం మండల పశువైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పారుడు రోగ నిరోధక టీకాలు వేశారు. రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 7వేల 191 జీవాలకు టీకాలు వేసినట్లు పశువైద్యులు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది టి వినిత, గంగా జమున, అహ్మద్‌పాషా, జి శ్రీనివాస్, గంగాధర్, మహేశ్వరి, సుధీర్ పాల్గొన్నారు.

ఘనంగా పత్రీజీ జన్మదిన వేడుకలు



బోధన్‌టౌన్(బోధన్): బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలను పత్రీజీ జన్మస్థల్– సావిత్రి ధ్యాన పిరమిడ్ కేంద్రం ఆధ్వర్యంలో బోధన్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కేక్‌కట్ చేశారు. అనంతరం శ్వాస మీద ధ్యాసపై వక్తలు భక్తులకు వివరించారు. కార్యక్రమంలో పిరమిడ్ కేంద్రం ప్రతినిధులు మల్లుగొండ, తల్వార్ రమేశ్, శ్రీనివాస్, రజిత వాణి, అంజయ్య, హన్మంత్‌రావుపటేల్ భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ



ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న కుటుంబ సభ్యులు, నాయకులు



బోధన్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జునైద్ అహ్మద్ ఖలీల్

ఆర్మూర్/బోధన్: ఆర్మూర్‌లో నాలుగో రోజైన మంగళవారం రెండు నామినేషన్లు నమోదైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ వినోద్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి తరఫున ఒక సెట్ నామినేషన్‌ను ఆయన కుటుంబ సభ్యులు, నాయ కులు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మ్యాక గంగాధర్ స్వతంత్ర అభ్యర్థిగా, ఆలూర్ మండలం గుత్పకు చెందిన చెరుకు ప్రేమ్‌కుమార్ ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌వో తెలిపారు. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణంలోని శక్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అస్గర్, రాకాసీపేట్‌కు చెందిన జునైద్ అహ్మద్ ఖలీల్ తమ నామినేషన్లను ఆర్‌వో రాజాగౌడ్‌కు అందజేశారు.

పార్టీ మారబోమని గ్యారెంటీ ఇస్తారా?

బాల్కొండ బీజేపీ అభ్యర్థి అన్నపూర్ణ ప్రశ్న

కమ్మర్‌పల్లి: ఆరు గ్యారెంటీలంటూ వస్తున్న కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అనంతరం పార్టీ మారబోమని గ్యారెంటీ ఇస్తారా? అని బీజేపీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణ ప్రశ్నించారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మానాల, బడితండా, దేగావత్ తండా గ్రామాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కొత్తగా గ్యారెంటీల పేరుతో వస్తున్నారని, మోసగాళ్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానాల పరిధిలో 750 మంది గిరిజనులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 250 మందికే పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. 30 పడకల ఆస్పత్రిలో 10 పడకలు కూడా లేవని, రెగ్యులర్ డాక్టర్‌ని నియమించకపోవడం మంత్రి చేతగానితనానికి నిదర్శనమని మండిపడ్డారు. తనను గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇప్పిస్తానని ఆమె హామీ ఇచ్చారు. పార్టీ మండలాధ్యక్షుడు కట్ట సంజీవ్, నాయకులు గంగాధర్, గంగనర్సయ్య, రమేశ్, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మానాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణ

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు మేలు చేస్తాం
- మాజీమంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి పి సుదర్శన్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్(బోధన్) : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని, ఈ సారి రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీమంత్రి, బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పి సుదర్శన్‌రెడ్డి అన్నారు. బోధన్ మండలం భవానీపేట్, సంగం, మీనార్‌పల్లి గ్రామాల్లోని ఆలయాల్లో సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు కట్టి సాగునీటి కష్టాలు తీర్చామన్నారు. టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండలాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, ముఖ్యనాయకులు తూము శరత్‌రెడ్డి, నరేందర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఘోస్ట్- 10.15,
టైగర్ నాగేశ్వరరావు - 01.10
నరకాసుర (తెలుగు) - 04.35
ఘోస్ట్- 7.35
భగవంత్ కేసరి (తెలుగు) - 10.30

స్క్రీన్-2 – మా ఊరి పొలిమేర-2 (తెలుగు) -
10.25, 1.15, 7.30, 10.20
లియో (తెలుగు) - 4.05

స్క్రీన్-3 – కీడాకోలా - 11.20, 2.00, 4.40, 7.20, 10.00

స్క్రీన్-4 – భగవంత్‌కేసరి(తెలుగు)-12.45, 6.35

విధి (తెలుగు)-4.10, శంకర్‌దాదా ఎంబీబీఎస్ - 10.00

ఆరు గ్యారెంటీలను అమలుచేస్తాం



నందిపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వినయ్‌రెడ్డి

నందిపేట్ (ఆర్మూర్): తెలంగాణలో కాంగ్రెస్‌తోనే అభివద్ధి సాధ్యమవుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆ పార్టీ అభ్యర్థి వినయ్‌రెడ్డి అన్నారు. నందిపేటలో వినయ్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్క నియోజకవర్గాలకు చెందిన వారు ఎమ్మెల్యేలు అయితే వారికి మన సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. లోకల్ వ్యక్తినైన తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి ఊరిలో వాటర్ ట్యాంక్‌లు కట్టించింది కాంగ్రెస్ మాత్రమేనని, పదేళ్లలో జీవన్‌రెడ్డి చేసింది శూన్యమని అన్నారు. ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కానీ, ఇళ్ల స్థలాలు కానీ ఇవ్వలేదని విమర్శించారు. తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. గోర్త రాజేందర్, మండల అధ్యక్షుడు మంద మహిపాల్, ఇంద్రుడు, శ్రీనివాస్, యూసుఫ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

మాక్లూర్: తన భర్త, ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డికి ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన భార్య రేవతిరెడ్డి కోరారు. మండలంలోని కొత్తపల్లి, చిక్లి గ్రామాల్లో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో అవినీతి, గుండా రాజకీయాలను చూసి తట్టుకోలేక రాకేశ్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఆమెవెంట కుమార్తె సుచరితరెడ్డితోపాటు, డి నరేశ్, దేవేందర్, శంకర్, రాజేశ్వర్, పోశెట్టి, లింగం, సురేశ్, గోపి, బబ్లూ ఉన్నారు.

కుంగిన పెద్దవాగు రోడ్డు వంతెన



కొత్తపల్లి శివారులో కుంగిన పెద్ద వాగు రోడ్డు వంతెన

బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లి శివారులోని పెద్ద వాగు రోడ్డుపై వంతెన రోజు రోజుకు కుంగుతున్నది. దీంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులోని ఊర చెరువు అలుగు నుంచి మిగులు జలాలు ప్రవహించే ఒర్రె ను దాటేందుకు గతంలోనే పెద్దవాగు రోడ్డుపై వంతెన నిర్మించారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో వంతెన కుంగుతున్నది. గత వారంరోజుల నుంచి కుంగుతున్న వంతెన వద్ద స్థానికులే హెచ్చరిక కోసం చెట్ల కొమ్మలను ఏర్పాటు చేశారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రోడ్డు మరమ్మతుల కోసం నిధుల మంజూరైనప్పటికీ వంతెన కో సం మాత్రం నిధులు మంజూరు కాలేదు. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూదన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899